మట్టి విగ్రహాలనే పూజిద్దాం



శృంగవరపుకోట: మట్టిగణపతి విగ్రహాలను న్యాయ మూర్తి వాణికి అందజేస్తున్న 'జియో' రామకృష్ణ

శృంగవరపుకోట: మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎస్.కోట మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వాణి పిలుపునిచ్చారు. జియో(గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్) వ్యవస్థాపకులు రామకృష్ణ సమకూర్చిన మట్టి గణపతులను కోర్టులో న్యాయవాదులకు బుధవారం పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, పలు వురు న్యాయవాదులు పాల్గొన్నారు.



గజపతినగరం: వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

గజపతినగరం: సహాయ స్ఫూర్తి,అమ్మ సేవ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్‌లో బుధవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అతిథిగా హాజరైన గజపతినగరం ఎస్ కె.లక్ష్మణరావు మాట్లాడుతూ పర్యావరణ హితం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని సూచించారు. సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు రమ్య, అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, సాయిరేవంత్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

మెనూ అమలు చేయకుంటే చర్యలు

దత్తిరాజేరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకాకం మధ్యాహ్న భోజనం అందించాలని, నిర్వాహకులు మెనూ అమలు చేయకుంటే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని మనబడి–మన భవిష్యత్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ నాగేశ్వరరావు హెచ్చరించారు. రామచంద్రాపురం ఉన్నత పాఠశాల, గొభ్యాం,చౌదంతివలస ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలల్లో వసతులు, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న విద్యాశాఖ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ భవనంలో ఉంటే సిబ్బందికి ప్రమాదమని, స్థానిక సచివాలయంలో కొన్ని గదులు విద్యాశాఖ కార్యాలయానికి కేటాయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఎంఈఓలు వెంకటరావు, సుధాకర్,ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ సింహాచలం ఆయన వెంట ఉన్నారు.

ప్రజాభిప్రాయసేకరణ

వేపాడ: వీలుపర్తి పంచాయతీలోని కొలికిపాలెం మెట్ట మీద క్వారీ నిర్వహణపై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. పంచాయతీలోని చినదుంగాడ,పెదదుంగాడ, కొలికిపాలెం గ్రామాల రోడ్లను అభివృద్ధి చేయాలని, తాగునీరు తదితర సదుపాయాలను క్వారీ యాజమాన్యం కల్పించాలని ఆ గ్రామాల పెద్దలు కోరారు. డీఆర్ఓ అనిత, ఈఈ సరిత, తహసీల్దార్ సన్యాసినాయుడు, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

గురుదేవ ట్రస్టు సేవలు అభినందనీయం



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేస్తున్న ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస: దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళపాలెంలోని గురుదేవ ట్రస్టును ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. ట్రస్టు నిర్వహిస్తున్న సూపర్‌స్పెషాల్టీ ఆస్పత్రి, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.ట్రస్టు సేవలను చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు వారికి వివరించారు.అనంతరం పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు,ఉపకరణాలను, వెయ్యిమంది చిన్నారులకు మట్టి గణపతి ప్రతిమలు,మొక్కలు పంపిణీ చేశారు. అలాగే జానపద కళాకారులకు దుస్తులు,మువ్వలు,గజ్జెలు తదితర సామగ్రి అందజేశారు. ట్రస్టు వైస్ చైర్మన్ ఫణికుమార్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



లాక్రోజ్ పోటీలకు ఎంపికైన నవీన్‌కుమార్

కొత్తవలస: మండలంలోని వాగ్దేవి కళాశాలకు చెందిన లాభాల నవీన్‌కుమార్ జాతీయ స్థాయి లాక్రోజ్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఈ. కుమార్‌బాబు బుధవారం తెలిపారు. ఇటీవల కర్నూలు జిల్లా లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి ఈ నెల 25న ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఏపీ తరఫున పాల్గొనేందుకు అర్హత సాధించాడన్నారు. విద్యార్థిని కళాశాల సిబ్బంది కె.మహేశ్వర రావు, ప్రవీణ్‌కుమార్, ఎం.లక్ష్మణరావు తదితరులు అభినందించారు.

ఓటర్ల సర్వే ప్రారంభం

గజపతినగరం: మండలంలో ఇంటింట ఓటర్ల సర్వే బుధవారం ప్రారంభమైంది. మండల కేంద్రంలో బీఎల్‌ఓలు చేపట్టిన సర్వేను తహసీల్దార్ రత్నకుమార్, ఈఆర్ఓ(ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) ప్రమీలా గాంధీ పరిశీలించారు. ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లు, చిరునామా, ఫొటోలు సరి గా ఉన్నదీ లేనిది సరి చూశారు. ఒక కుటుంబానికి చెందిన వారి ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని, 18ఏళ్లు నిండిన వారందరితో ఓటుహక్కు కోసం దరఖాస్తు చేయించాలని బీఎల్‌ఓలను వారు ఆదేశించారు. ఎలక్షన్ డీటీ సతీష్, వీఆర్ఓ శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహాయం



ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో చేపడుతున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విశాఖపట్నానికి చెందిన కోనేటి సుధారాణి రూ.1,01,000 ఆర్థిక సహాయం చేశారు. దాత విశాఖలోని తన నివాసంలో ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులకు బుధవారం నగదు అందజేశారు. ట్రస్టుబోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, విష్ణు, శ్రీనివాసరావు, రవి పాల్గొన్నారు.

నేత్ర వైద్యశిబిరం

చీపురుపల్లి: చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల యూనిట్ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం నేత్రవైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యులు 100 మందికి నేత్ర పరీక్షలు చేసి, 26మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరికి పుష్పగిరి కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించనున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పి.సత్యం, కార్యదర్శి అంపోలు సత్యనారాయణ, కోశాధికారి కె.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

శృంగవరపుకోట/వేపాడ: విజయవాడ వరద బాధితుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఎస్.కోట పట్టణంలో, వేపాడ మండలంలోని బొద్దాం తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం పునరావాసం, ఆర్థిక సహాయం, మందులు, ఆహారం తక్షణం అందివ్వాలని, పంటలు కోల్పోయి, భూములు మేటలు వేసిన రైతులను ఆదుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు మద్దిల రమణ, చల్లా జగన్, గాడి అప్పారావు, చలుమూరి శ్యామ్, సీహెచ్.ముత్యాలు, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్:పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-2157]

SERVICES

■ ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

WANTED

■ Wanted Male and Female work for MNC Company Qul: 10th to Degree, Sal: 15k to 25k cont: 9502712418 (work from home facility is available) [G-9022]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయటానికి కార్గో సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, క్యాబ్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 28000 నుంచి 34000 రూాము + భోజనం ఫ్రీ. Ph: 9133671684 [HA-579]

■ కష్టలెస్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.